ప్రజాశక్తి

Vol. 2, no. 70

(Mar. 15, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 70

(Mar. 15, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

Regd. No. 4486 4 పేజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 15—3—47 శనివారం [సంచిక 70

ప్రకాశం మంత్రివర్గం

బడ్జెట్ ఆమోదింపబడేవరకు ఉంటుంది

మద్రాసు, మార్చి 14

ప్రధాని ప్రకాశం ఈరోజు గవర్నరుకు రాజీనామా ఇచ్చారు. కాని బడ్జెట్ ఆమోదింపబడేవరకూ ప్రకాశం మంత్రివర్గమే ఉండాలని, అంతవరకు రాజీనామాను అంగీకరించనని గవర్నర్ చెప్పారు. ప్రకాశంగారు అందుకు అంగీకరించారు. 93 వ సెక్షన్ రాకుండా ఉండాలంటే ఇదే మార్గమని గవర్నర్ నిర్ణయించాడని ప్రభుత్వ ప్రకటన వెలువడింది.

దక్షిణాఫ్రికాలో

రంగుజాతుల సమైక్యత

జొహానెస్బర్గు, మార్చి 11

దక్షిణాఫ్రికా భారతీయులు, ఆఫ్రికా దేశీయులు, సమాన ఆశయ సాధనకు పరస్పర సహకారంతో కృషి చేయడానికి చరిత్రాత్మకమైన ఒడంబడిక కుదుర్చుకున్నారు. 80 లక్షల ఆఫ్రికా దేశీయుల జాతీయ సంస్థ అయిన 'ఆఫ్రికా దేశీయుల కాంగ్రెసు' ప్రెసిడెంటు, నేటాల్, ట్రాన్సువాల్ భారతీయ కాంగ్రెసు నాయకులు ఈ రోజు మూడు గంటలు సంప్రతింపులు జరిగిన తరువాత సంయుక్త ప్రకటనలో ఈ నిర్ణయాన్ని తెలిపారు.

బ్రిటిష్ ప్రకటన బండారం బయటపడింది

తాత్కాలిక ప్రభుత్వానికి అధినివేశ ప్రభుత్వాధికారం ఉండదు'

'వైస్రాయి అధికారాలు మారవు'

పార్లమెంటులో లారెన్సు స్పష్టీకరణ

లండన్, మార్చి 13

ఈరోజు పార్లమెంటు ప్రభువులసభలో కన్సర్వేటివ్ లార్డు క్రాన్‌బోర్న్ ప్రభుత్వాన్నిలా ప్రశ్నించాడు:

"కాంగ్రెస్ తీర్మానాన్నిబట్టి ఇండియా చట్టంలోని షరతులను మారుస్తారా? వైస్రాయి అధికారాలు, బాధ్యతలను తగ్గిస్తారా. తగ్గించేట్టయితే కొత్త వైస్రాయి ఏలాంటి దృక్పథం అవలంబించాలో చెబుతారా?"

ఈ ప్రశ్నకు ఇండియామంత్రి పెథిక్ లారెన్సు ఇలా సమాధానమిచ్చాడు:

"అధికారం మార్పు కార్యక్రమం జరిగే లోగా ఇండియాచట్టం (1935)లోని ప్రతిషరతును తు. చ. తప్పకుండ అమలుపరచడం కష్టమని అట్లీ ప్రకటనలో సూచించాము.

"ఈ పరిస్థితినిగూర్చి బ్రిటిష్ రాయబారు లుగా మేము ఇండియాకు వెళ్ళినప్పుడే గమనించాము. ఈ విషయమై భారత నాయకులతో రాయబారాలు సాగించాము. ఉత్తర ప్రత్యుత్తరాలు నడిపాము. మే 30 వ తేదీ (1946) వైస్రాయి. కాంగ్రెస్ అధ్యక్షునికి వ్రాసినలేఖలో తాత్కాలిక ప్రభుత్వానికి అధినివేశ ప్రభుత్వానికిన్న అధికారాలు ఉండవని స్పష్టపరిచాడు. ఎందుకంటే అధినివేశ ప్రభుత్వంలాగ చూడాలంటే రాజ్యాంగ పద్ధతిని పూర్తిగా మార్చవలసి ఉంటుంది.

"అమలులో పరిపాలనలో సాధ్యమైనంత స్వతంత్ర మిస్తామని, అధినివేశ ప్రభుత్వం వలెనే సలహాలు తీసుకోవడంలో, వినడంలో వ్యవహరిస్తామని ఆరోజే వైస్రాయి చెప్పాడు. ఇప్పటికీ కూడ ఇదేపరిస్థితి ఉన్నది. ఈ పరిస్థితి ఎలా నడపడం అన్న విషయం కొత్త వైస్రాయితో చర్చిస్తున్నాము."

క్రాన్‌బోర్న్ "1948 జూన్‌లోగా అన్ని పార్టీలకు అమగుణమైన రాజ్యాంగచట్టం ఏర్పడకపోతే, అధికారాన్ని ఎవరికి అప్పగించాలి అనేది బ్రిటిష్‌ప్రభుత్వమే నిర్ణయించాలి. అని ప్రకటనలో ఉంది. అందులో మార్పేమీలేదా?"

లారెన్సు: "అట్లీ ప్రకటనలో ఉన్న దానిలో మార్పేమీలేదు."

సైమన్: "ఇండియాచట్టంలో వైస్రాయికి ప్రత్యేక అధికారాలు, బాధ్యతలు వున్నవి. అవన్నిటికీ చట్టంలో మార్పు లేకుండా తొలగించివేయ వీలవుతుందనుకుంటున్నారా?"

లారెన్సు: "చట్టం ఏమీమారదు. కాని, వ్యవహారపాలన కార్యక్రమం సాగే కొద్దీ సాంప్రదాయాన్నిబట్టి కొన్ని మార్పులు వస్తాయి. పార్లమెంటులో పెట్టకముందే చట్టాన్ని మార్చాలనే ఉద్దేశంలేదు."

సైమన్: వైస్రాయిఅధికారములను సంప్రదాయానుగుణంగా త్రోసివేయ వీలున్నదా" అని తిరిగి ప్రశ్నించగా లారెన్సు కానిం కేమీ చెప్పలేనన్నాడు.

వైస్రాయి అధికారాలు మారవు

క్రాన్‌బోర్న్: "తాత్కాలిక ప్రభుత్వం అధినివేశ ప్రభుత్వంలాగా చూడబడాలంటే, వైస్రాయి అధికారాలు దేశ భవిష్యత్తు తాత్కాలిక ప్రభుత్వానికే అప్పగించాలన్న మాట. దీనికి ప్రభుత్వం అంగీకరిస్తుందా? అలాఅంగీకరిస్తే బ్రిటిష్‌ప్రకటనను పూర్తిగా ఉల్లంఘించినట్లవుతుందికదా"

లారెన్సు: "వైస్రాయి మే 30 తేదీ కాంగ్రెస్ అధ్యక్షునికి వ్రాసిన లేఖ సంగతి ముందే చెప్పాను. రాజ్యాంగ చట్టం పూర్తిగా విభిన్నమైనది. కాబట్టి తాత్కాలిక ప్రభుత్వానికి అధినివేశ ప్రభుత్వానికున్న అధికారాలు ఉండవని వైస్రాయి ఆలేఖలో స్పష్టపరచాడు"

సామ్రాజ్యంలోనే ఇండియానుంచాలట

ఇందుకై ఇవాట్ మంతనాలు

కాన్‌బెర్రా, మార్చి 13

ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి డాక్టర్ ఇవాట్ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి దాసుడు.

ఐక్యరాజ్య సమితిలో చిన్న దేశాలంటూ శ్రీరంగనీతులు చెప్పి బ్రిటిష్ సామ్రాజ్యవాదుల కుట్రలకు ప్రోద్బలంచేస్తూ వచ్చాడన్నది లోకవిదితం.

ఇప్పుడీయన భారతదేశాన్ని బ్రిటిష్ సామ్రాజ్యంలో ఉంచేట్టుచూచి బ్రిటిష్ పీడనను చిరస్థాయిగా ఉంచాలని చూస్తున్నాడు. ఇతని విషయమై పండిత నెహ్రూతో సంప్రతింపులు సాగిస్తున్నాడని అధికారవర్గాలు తెలుపుతున్నట్లు రాయిటర్ విలేఖరి వ్రాస్తున్నాడు.

సంప్రతింపులకు నెహ్రూ అంగీకరించాడట. సామ్రాజ్యంలోనే ఉంటే ఆస్ట్రేలియా, ఇండియాలు కలిసి ఆగ్నేయాసియా రంగమంతా ప్రాధాన్యత వహించవచ్చునని ఈ బ్రిటిష్ దాసుడు చెబుతున్నాడు.

భారతదేశం బ్రిటిష్ సామ్రాజ్యంలో ఉండదని, సంపూర్ణ స్వతంత్రంగా ఉండాలని ఎన్నడో భారత ప్రజానీకం స్పష్టపరిచింది. అయినప్పటికి కాంగ్రెస్, లీగు నాయకులు అవలంబిస్తున్న రాజీ పంథావల్ల ఇలాంటి సంప్రతింపులకు వీలు చిక్కుతున్నది. దీనికి ప్రజానీకం ఎన్నడూ సహించదు.

అసలీ విషయంలో సంప్రతింపులకు రాయబారాలకు ఏమాత్రం ఆస్కారం లేదు.

కొయలిషన్ ప్రభుత్వాలేర్పడాలి

కలకత్తా, మార్చి 13

భారతీయులకు అధికారం వొప్పగిస్తామంటూ బ్రిటిష్ ప్రభుత్వంచేసిన ప్రకటన మీద బెంగాల్ ప్రధాని పత్రికా విలేఖరులతో ఈ విధంగా చెప్పారు:

"భవిష్యత్తులో స్వతంత్రం వచ్చాక మనం పరస్పరసహాయంతో సమిష్టిగా పనిచేయ వలసిన అవసరంవుంది. ఆవిధంగా చేయగల దానికై ఇప్పటినుండీ మనలోమనకు గలభేదాలను సరిదిద్దుకొనేటందుకు ప్రయత్నాలు చెయ్యాలి.

"పెద్దలందరివి చెప్పదగిన మనదేశంలో ప్రతిరాష్ట్రంలోనూ భిన్నాభిప్రాయాలుగల ప్రజలున్నారు. అందుచేత ప్రభుత్వం ఏదో పార్టీ అధికారం క్రిందవుంది ప్రయోజనం లేదు. సాధ్యమైనంతవరకు ప్రధానపార్టీలతో మంత్రి వర్గాలు ఏర్పాడాలి ఇదివరలో ఆ ప్రయత్నాలు జరిగినప్పటికి విశేషంగా అభిప్రాయభేదాలుండడంచేత ఫలవంతం కాలేదు.

"స్వతంత్రం వచ్చిందంటే ప్రజలు ప్రభుత్వంతో అందరు సహకరించాలి; ఇప్పట్లో ఆ అవకాశాలు కనబడ్డం లేదు. కాని, అన్ని పార్టీలవారూ గౌరవించగల ఒక నిర్ణయానికి వెంటనే ప్రయత్నించాలి. ఆ విధంగా స్వతంత్ర రాజ్యాంగంలో ప్రజలు తమదే ప్రభుత్వం అని అనుకొనజాలరు."

రాజ్యాంగ సభలో పాటియాలా

సీట్ల విషయంలో రాజీ కుదిరింది

పాటియాలా, మార్చి 13

రాజ్యాంగ సభ, నరేంద్ర మండలుల రాయబార సంఘాల మధ్య సంస్థానాలకిచ్చే స్థానాలపై ఒడంబడిక కుదిరినందున పాటియాలా రాజ్యాంగసభ కార్యక్రమంలో పాల్గొనగలదని నేడు పాటియాలా మహారాజు ఒక ప్రకటన చేశాడు.

మతావేశాల మించిన పెద్ద పిచ్చిలేదు

ప్రార్థనాసభలో గాంధీజీ

పాట్నా, మార్చి 12

నేడు ప్రార్థనానంతర సమావేశంలో గాంధీజీ ఈ విధంగా వుపన్యసించారు.

"పరిస్థితులను అర్థం చేసుకోగల శక్తి బ్రిటిష్‌వాళ్ళకుంది. ఇకఉండడంలాభంలేదనుకున్నారు. కనుకనే కూడా ఆలసించకుండా ఈ దేశం వదిలిపోతున్నారు. వారుపోయినాక మన కర్తవ్యం ఏమిటి? ఒకరినొకరు తన్నుకొని బానిసత్వం ధృవపరచుకొనడమా? మతావేశాలను మించిన పెద్ద పిచ్చితనం వుండబోదు. ప్రతీకారంకోసం మశీదులు తగులపెడితే దేవాలయాలు ఉద్ధరించబడవు."

మీరు స్నేహంగాఉంటే నేనుపంజాబు వెడతాను

బీహార్ ప్రజలకు గాంధీజీ

పాట్నా, మార్చి 13

నేటి సాయంకాలం ఒబేదుల్లా చౌక్‌లో ప్రార్థనానంతరోపన్యాసం ఇస్తూ గాంధీజీ ఈవిధంగా చెప్పారు:

"భారతదేశంలో ప్రజలు ఒకరినొకరు శత్రువులుగా చూచుకొనడం వలన మన బానిసత్వం దృఢపడుతుంది. ప్రతివారు బాధ్యత వహించి జరిగిన తప్పును సర్దుకొనేందుకు ప్రయత్నించాలి.

"నన్ను పంజాబుకువెళ్ళి హిందూ - ముస్లిముల నడుమ ఐక్యతకై పనిచెయ్యమని ఒకరునాకు సలహాయిచ్చారు. బీహారులో రెండుమతాలవారు స్నేహంగా వుండగలిగితేనే నేను పంజాబు వెడతాను. ప్రస్తుతం పంజాబులో హిందూ - ముస్లిం శిక్కులకు ఈ ఆవేశాలు మరవమని విజ్ఞప్తిచేస్తున్నాను."

పంజాబు విభజన కూడదు

వివాదాలు మరింత పెరుగుతాయి

బాబా ఖరక్‌సింగ్ ప్రకటన

పంజాబులో అంతర్యుద్ధజ్వాలలు ఆరిపోలేదు

లాహోరు. మార్చి 13

పంజాబును విభజించాలన్న కాంగ్రెస్ తీర్మానంపై సిక్కునాయకుడు బాబాఖరక్ సింగ్ ఇలా ప్రకటించాడు:

"విభజనవల్ల పంజాబు మొత్తంమీద ఏమీ ప్రయోజనం ఏర్పడదు. సిక్కులకూ దీనివల్ల ప్రయోజనముండదు. రావినదికి అవలనున్న ముస్లిమేతరులకు ఇందువల్ల చాల అన్యాయం జరుగుతుంది. కాబట్టి ఈ విభజనను ప్రతి విజ్ఞయితీగల పంజాబువారుడూ ప్రతిఘటించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

"పంజాబులోని రాజకీయ సాంఘిక సమస్యలకు కాంగ్రెస్ చెప్పిన విభజన సరియైన పరిష్కారమార్గం కాదు. ఈ విభజన తీర్మానం చేయడంలో కాంగ్రెస్ ఒక విధంగా పాకిస్తాన్ వాంఛను ఆమోదించింది.

"నా మాతృభూమిని ఏవిధంగా విభజించడానికి కాని నేను ఒప్పుకోను. అసలు విభజన సూత్రభంగాల ప్రమాదాలకు దారితీస్తుంది. అందువల్ల నిరంతరం రెండు మతాలవారూ పరస్పరం కత్తులు దూసుకొని నిలుచోవలసి వస్తుంది. ఇలా అంతర్యుద్ధం సాగుతుంటే, మధ్యలో కల్పించుకొని పెత్తనం చెలాయించేందుకు విదేశీయులకు అవకాశం దొరుకుతుంది. శాశ్వతంగా భారత రాజకీయాల్లో విదేశీయులకు తావేర్పడుతుంది."

లీగు శాసన సభ్యుడు కరమత్ ఆలీ ఒక బహిరంగ సభలో ఇలా అన్నాడు: "అంతర్యుద్ధం కన్నా నష్టకారణమైనది ఇంకొకటి లేదు. స్వతంత్ర పోరాటం ఇందులో నాశనమైపోతుంది. నేడు పంజాబులో జరుగుతున్న ఘోరాలు వినాశకరమైనవి."

అన్ని పార్టీలు ఏకమై శాంతి ఏర్పరచాలని క్రైస్తవ సంఘం ప్రకటించింది.

పంజాబుకు నెహ్రూ

పండిత నెహ్రూ పంజాబుకు రేపు బయలుదేరుతున్నాడు. అయన కొట్లాటలు జరుగుతున్న లాహోరు, రావల్పిండి, ముల్తాన్, అమృతసర్ లకు వెళ్ళి వస్తాడు.

లీగు నాయకుల మందాల్ ఖాన్ మొదలైన వారు ఈరోజు అమృతసర్‌కు వెళ్ళివచ్చారు. అక్కడి ఘోర పరిస్థితులను స్వయంగా పరిశీలించి వచ్చారు

సర్దార్ బలదేవసింగు అమృతసర్, ముల్తాన్ ప్రాంతాలకు వెళ్ళి వచ్చారు.

పంజాబు రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యం క్రింద 20 మంది వలంటీర్లు రావల్పిండికి వెళ్ళి శాంతి స్థాపనకు పని చేస్తున్నారు. కర్నల్ థిల్లాన్ ముల్తాన్‌కు వెళ్ళారు.

పరిస్థితులు విషమిస్తున్నవి

గవర్నరుకు కాంగ్రెస్ కార్యదర్శి తంతి

పంజాబు రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గవర్నరుకొక తంతినిచ్చారు. పడమటి పంజాబు, వాయువ్య పంజాబు జిల్లాలలో పరిస్థితి విషమిస్తున్నదని ఆ తంతిలో ఉంది. "రావల్పిండి, ముల్తాన్ డివిజన్లలో బయలుదేరిన కొట్లాటలు మిగత జిల్లాలకు అంటురోగంలా వ్యాపిస్తున్నవి. ముస్లిమేతరులు చాలు గ్రామాలలో భయభ్రాంతులైఉన్నారు. ఝాంగ్, మైన్‌వాలీ, షాహపుర, డేరాఘాజీఖాన్ మొదలైన జిల్లాలకు మిలిటరీని పంపాలి."

రావల్‌పిండి అటక్ జిల్లాలలో దారుణ ఘటనలు

లాహోరు, మార్చి 13

రావల్‌పిండి అటక్ జిల్లాలలో, పట్టణాలలో తప్ప, గ్రామ ప్రాంతాలలో పరిస్థితులు చాల ఆందోళనకరంగా ఉన్నవి. కాంబెల్‌పూర్ జిల్లాలో దోపిడీలు, ఇళ్ళు తగులబెట్టడం జరుగుతోంది. ఈ ప్రాంతంలో ప్రజలు భయభ్రాంతులై ఉన్నారు.

మియన్వాలీలో పరిస్థితి ఘోరంగా పరిణమించింది. ముల్తాన్, సాదర్, షుజాబాద్ మొదలైనచోట్ల చాల సంఘటనలు జరుగుతున్నవి. జలంధర్‌లో ఒకరిని చంపివేశారు. ఒకరికి తీవ్రమైన గాయాలు తగిలాయి.

లూధియానాలో తొమ్మండుగురు కత్తిపోట్లకు ఎరయైనారు. ఇంకొక మిలిటరీ దళం ఇక్కడికి త్వరలో రానున్నది.

లాహోరులో ఈరోజు ఒక కాగితాల ఫ్యాక్టరీని తగులబెట్టారు. ఇందువల్ల 8 లక్షల రూపాయల నష్టమవుతుందని అంచనా వేస్తున్నారు. "ఇరవైమందికి పైగా వచ్చి ఈ కాగితాల ఫాక్టరీకి రాత్రి నిప్పంటించారు.

ప్రభుత్వ ప్రకటన

ప్రభుత్వప్రకటన ఈవిధంగా ఉంది:

"ఈరోజు రైల్వేస్టేషనువద్దఒకరినిపొడిచివేశారు. లాహోరు పట్టణంకూడ శాంతంగా ఉందని చెప్ప వీలులేదు.

అమృతసర్‌లో కొంత శాంతి ఏర్పడింది. ఒక ముస్లిం ఇంటికి నిప్పంటించగా, హిందువులు సిక్కులుకూడ సాయపడి ఆర్పివేశారు. రాత్రి దోపిడీచేస్తున్నవారిపై పోలీసులు కాల్పులు సాగించారు. వదంతులు వ్యాపిస్తున్నాయి."

ఆందోళనకరమైన వార్తలు

రావల్పిండి, మార్చి 14

రావల్పిండి, అటక్‌జిల్లాలలోని గ్రామాలనుండి ఆందోళనకరమైన వార్తలు వస్తున్నవి. 12 గ్రామాలు దగ్ధమైపోయాయి. ఇంకా మిగత గ్రామాలకు అగ్గిసోకుతుందని భయపడుతున్నారు. ఇప్పటికి గ్రామాలనుండి రావల్పిండికి 12 వేలమంది కాందిశీకులు వచ్చారు.

కాశీలో మతకలహాలు

బెనారెస్, మార్చి 13

ఈరోజు సాయంత్రం హఠాత్తుగా ఇక్కడ మతకలహంఆరంభమయింది. ఆర్యసమాజం వారి ఊరేగింపుపై రాళ్ళు పడడంతో ఇది మొదలైంది. చాల ప్రాంతాల్లో పొడుచుకున్నారు. ఒక వీధిలో ఒకరు చచ్చిపడి ఉన్నారు. బజారులన్నీ మూతపడినవి.

పోలీసులు ఒకచోట లాఠీచార్జి చేశారు. ఒకచోట కాల్చారు. కర్ఫ్యూ ఉత్తర్వు అమలు జరుపబడింది. (మిగతా 4వ పేజీలో)

నైజాం లెవీవసూళ్లలో లంచగొండుల మోసం

జాగీర్దారుల ధాన్యపుగాదెలు వదలి పేదరైతుల తిండిగింజలు దోచుకుంటున్నారు

నీరుకొండ అప్పారావు

లంచగొండులబాధ

జాగీర్దార్ల బ్లాక్‌మార్కెటు

ప్రజల యిక్కట్లు

ప్రజలలో చైతన్యం

ధాన్యసేకరణకు వ్యతిరేకతలేదు

ప్రభుత్వ విర్లక్ష్యం

ప్రజల కోరికలు

ప్రజల డిమాండ్లు

ప్రభుత్వ వ్యాపారం

ఈ వృత్తి కంటె కట్టెలమ్ముకోడం మేలు

ఉపాధ్యాయుని ప్రసంగం

ఆంధ్రరాష్ట్ర పత్రికా రచయితల మహాసభ

అహ్వాన సంఘ ఏర్పాటు

కృష్ణాజిల్లా యువజన మహాసభకు సన్నాహాలు

కృష్ణాజిల్లా రైతుసంఘ ప్రతినిధుల సమావేశం

ప్రజాశక్తి చందా

విపరాలు

సంవత్సరం చందా	రు.	24-0-0
విడిప్రతి		0-1-0
వారపత్రిక సంవ చందా		0-1-0
వారపత్రిక		0-2-0

మునగపాక మున్సబ్ గిరీనుండి ప్రజాసేవకునికి పదవీచ్యుతి

స్వార్థపరుడైన కరణానికి 'చార్జీ' యిచ్చారు

అనకాపల్లి, మార్చి 8

త్యాజంపూడి కమిటీ అక్రమాలు

బర్మా కాందిశీకుల అగచాట్లు

చేనేత కాంగ్రెసు ధనాపహరణ

చేనేత పారిశ్రామికులకు హెచ్చరిక

తెనాలి, మార్చి 12

హిందూకాలేజీ టీచర్ల సమ్మె విరమణ

కొన్ని కోర్కెలు అంగీకరించబడ్డాయి

గుంటూరు, మార్చి 12

వేరుశెనగ కంట్రోలు తొలగింపు

మద్రాసు, మార్చి 12

"1947 మార్చి ..."

సక్రమమైనధరతో ధాన్యసేకరణచేసి ఫ్యాక్టరీ కార్మికులకు సవితలగించాలి

రాష్ట్ర ఫ్యాక్టరీ కార్మికసంఘ ప్రతినిధుల తీర్మానం

బెజవాడ, మార్చి 11

ప్రెస్ కార్మికులపై యజమాని దౌర్జన్యం

చీఫ్ పాలించడానికి కుట్రలు

రాజమండ్రి, మార్చి 12

కడపజిల్లా ఆహారపరిస్థితి

జిల్లారైతుసంఘ తీర్మానాలు

జమ్మలమడుగు, మార్చి 5

పరప్రభుత్వాన్ని పారదోలగల సమర్థులు మాజీసైనికులు

పాలకొల్లు, మార్చి 8

అగ్నిప్రమాదానికి గురియైన బాధితులు

కంకణం, మార్చి 4

పార్టీనిధి

పోరంకి ముస్లిం విరాళం

పొగాకు కార్మికుల దుర్భరస్థితి

కనీసకోర్కెలు యజమాన్లు నెరవేర్చాలి

రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ ప్రకటన

గుంటూరు, మార్చి 12

పనిగంటలు

సర్వీసు

సెలవులు

బోనసు

ప్రావిడెంటుఫండు

గ్రాట్యుయిటీ

వేతనాలు

బెంగాల్ రైతులపై పోలీసు కాల్పులు

బర్ద్వాన్, మార్చి 13

పాదర్ తానాలోని కాథురీ గ్రామం ప్రజల మీద పోలీసులు కాల్పులు కాల్చడంవలన ముగ్గురు గాయపడ్డారని తెలుస్తూంది.

కౌలవసూలుకొరకై ఒక రైతుయొక్క ఆస్తిని జప్తు చేశారు. రైతులు కట్టుకట్టి దానిని పాటలో కొనలేదు. అందుపై కనితో పోలీసు సాయం తెచ్చుకొని, ఆ సామాన్లు తరలించడానికి ప్రయత్నించారు. గ్రామస్థు లంతా గుమిగూడి నాటిని తీసుకుపోవడానికి సహాయం నిరాకరించారు. పోలీసులు బలవంతంచేసితే ఎదురు తిరిగారు. ప్రజలపై పోలీసులు తుపాకులు కాల్చారు. ఫలితంగా ముగ్గురికి గాయాలు తగిలినట్లు తెలుస్తూంది.

కష్టాలు చెప్పవచ్చిన కార్మికులమీద

కార్మికశాఖ మంత్రి కేకలు

మద్రాసు, మార్చి 13

2 రోజులనుంచి సమ్మె చేస్తూన్న బకింగ్ హామ్ కర్నాటిక్ మిల్లు కార్మికులు నేడు తౌంజగోడ్డులోని కార్మికశాఖ మంత్రి గిరి గారి ఇంటిముందు పెద్ద ప్రదర్శనం చేశారు. ఊరేగింపులోనివారు కొందరు ఇంటి ఆవరణ లోకి వెళ్ళి కార్మికమంత్రి వెంటనే తగాయిదా పరిష్కరించాలని కోరారు. ఆ తగాయిదా విషయం వినడానికి బదులు గిరిగారు కార్మికులపై మండిపడి కేకలు పెట్టారు. కార్మికులు తిరిగి వచ్చేశారు.

పోర్టు కార్మిక నాయకుల అరెస్టు

కలకత్తాలో కార్మికులపై కాల్పులు

కలకత్తా, మార్చి 13

కలకత్తా పోర్టు కార్మికులు నేటికి 5 వారాలనుండి సమ్మెచేస్తున్నారు. నేడు కార్మికుల ప్రత్యేక సమావేశం జరుగుతుండగా పోలీసులు వచ్చి సమ్మెకమిటీ సహాయ కార్యదర్శి జె. ఎమ్. కౌరమ, మరి 17 గురిని అరెస్టుచేశారు. ఆటుతర్వాత అక్కడ పోగు పడిన కార్మికులను చెదరగొట్టడానికనే పేరుతో వారిపై తుపాకులు కాల్చారు. ఫలితంగా ఇద్దరు గాయపడ్డారు.

మార్చి 18 నుండి లక్నో టీచర్ల సమ్మె

20 వేలమంది సమ్మెచేస్తారు

లక్నో, మార్చి 12

టీచర్ల కోరికలు తెలియపరచేందుకు జరిగిన ఆందులో మార్చి 18 నుండి సమ్మెచేయాలని లక్నో టీచర్లు నిర్ణయించేశారు.

యు. పి. సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయుల సంఘ వారి సమ్మెకమిటీ సిద్ధాన్ని ఆమోదిస్తూ వీరు ఈ తీర్మానం చేశారు.

సమ్మెలో 20 వేలమంది టీచర్లు పాల్గొంటారు. 250 వేలమంది విద్యార్థులకు చదువు చెడుతుంది.

టీచర్లు తమజీతాలను పెంచాలనీ, కరువు భత్యం పెంచాలనీ కోరుతున్నారు. మార్చి 15లోపున ప్రభుత్వం వారి కోరికలను అంగీకరించకుంటే 18నుండి సమ్మెజరుగుతుంది.

42 ఆగష్టు ఖైదీల ప్రమాదకర స్థితి

కాంగ్రెస్ ప్రభుత్వం కదలడంలేదు

పాట్నా, మార్చి 13

హజారీబాగ్ సెంట్రల్ జైలులో వున్న 6 గురు 1942 ఆగష్టు ఖైదీలను విడుదల చెయ్యాలని కోరుతూ 29 రోజులనుంచి ఉపవాసం చేస్తున్నారు. వారిలో ముగ్గురిస్థితి చాలా ప్రమాదకరంగా వుంది. ఈ విషయమై బీహార్ కాంగ్రెసు మంత్రివర్గం వద్దకు యెన్ని రాయబారాలు వెళ్ళినా ఇంతవరకు ప్రయోజనం కలగలేదు.

మలయా భారతీయ కార్మికుల సమ్మె

సింగపూరు, మార్చి 12

జెహోర్‌లోని టాంగ్‌కాక్ ఎస్టేట్‌లో 6 గురు భారతీయ కార్మికులను పనులనుండి తొలగించినందుకు సహమ్మతిగా భారతీయ కార్మికులందరూ సమ్మె ప్రారంభించారు.

మార్చి 1 న-డీ పెడ్‌నాక్ ఎస్టేట్‌లోని భారతీయ కార్మికులు 750 మంది సమ్మె చేస్తున్నారు.

పాలాహో ఎస్టేట్‌లో సమ్మెచేస్తూన్న భారతీయ కార్మికుల సమ్మె సాగుతూనే వుంది.

కొలాంగ్‌జిల్లా కార్మిక సంఘ నాయకులు ఇద్దరిమీద కేసు సాగించబడుతూంది.

1600 యూరపియన్ ఉద్యోగులు

కామన్సులో వివరణ

లండన్, మార్చి 11

ఇన్నాళ్ళుదాకా బ్రిటిష్ సామ్రాజ్యవాద సేవకు మూల స్తంభాలుగా సివిల్ సర్వీస్ ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఈ సిరంకుశోద్యోగులు భారతదేశాన్ని పీల్చి పిప్పిచేశారు. వీరి విషయంలో పదే పదే కామన్సులోని కన్సర్వేటివ్‌లు కుశల ప్రశ్నలు వేస్తుంటారు.

ఈ రోజు ఇండియాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల క్రింద యూరపియన్ సివిల్ ఉద్యోగులు ఎంతమంది ఉన్నారని ఒక కన్సర్వేటివ్ అడిగాడు. అందుకు ఇండియా సహాయమంత్రి ఇలా సమాధాన మిచ్చాడు:

"ఇండియాలో ఉన్నతోద్యోగాలలో ఉన్న యూరపియనుల సంఖ్య దాదాపు 1600. అందులో 600 మంది సివిల్ సర్వీసులోను, 350 మంది పోలీసు సర్వీసులోను ఉన్నారు. వారు ఏ ప్రభుత్వంక్రింద ఉన్నారో చెప్పడం కష్టం."

(మొదటి పేజీ తరువాయి)

పెషావర్‌లో యింకా అశాంతి

ఇక్కడింకా పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నది. బలవంతంగా మతం మార్పడం, ఇళ్ళకు నిప్పంటించడం, ప్రార్థనాలయాలను దగ్ధంచేయడం పెషావర్, హజారా జిల్లాలలో సాగుతున్నది.

మిగతాజిల్లాలలో లీగు ఉద్యమం శాంతంగా సాగుతున్నది.

మతకలహాలకు దిగకండని జిన్నా విజ్ఞప్తి

జిన్నాగారి ఆజ్ఞానుసారం సరిహద్దురాష్ట్ర లీగునాయకుడు పీర్ సాహెబ్ మంకీ షరీఫ్ వాన్ ఇలా ఒక విజ్ఞప్తి చేశాడు.

"ముస్లిములు మతకలహాలలో చేరరాదు. మైనారిటీల రక్షణ మన విద్యుక్తధర్మం.

"బ్రిటిష్ కుపాకుల బలంతో అధికారంలో ఉన్న కాంగ్రెసు మంత్రివర్గానికి వ్యతిరేకంగా మాత్రమే మనం ఉద్యమం నడుపుతున్నాం. ఇలాంటప్పుడు మతకలహాలు రేగితే, ముస్లిములకే నష్టం."

నైజాంలో మతకలహం

ఉస్మానియాబాదు జిల్లాలో మతకలహాల వల్ల ముగ్గురు చనిపోయారు. చాలమంది గాయపడినట్లు నిజాంప్రభుత్వం ప్రకటించింది.

ఫార్మోసాలో కొమింటాంగు రాక్షసపాలన

వాన్‌కింగ్, మార్చి 13

యుద్ధానంతరం ఫార్మోసాదీవిని కొమింటాంగు ప్రభుత్వం తన పాలనకిందికి తీసుకుంది. అనాటినుంచి అక్కడి పరిస్థితులు, పానిస్టు జపాను పాలనలోకన్నా ఘోరంగా పరిణమించాయని 'మాంచెస్టరు గార్డియన్' అనే పత్రిక వ్యాఖ్యానించింది. ఈ పరిస్థితులను అంతమొందించి, ప్రజాతంత్ర వ్యవస్థకోసం అక్కడి ప్రజలు ఇటీవల తిరుగుబాటు ప్రారంభించారు.

అక్కడి పరిస్థితులను చక్కబెట్టడం కోసం అంటూ కొమింటాంగు ప్రభుత్వం ఒక మిలిటరీ అధికారిని, అదనపు సేనలిచ్చి పంపింది.

ఈ అధికారి రావడంతో ఫార్మోసాలో రాక్షసపాలన తాండవిస్తోంది అని అక్కడ నుంచి వచ్చిన ఒక ప్రతినిధివర్గం ప్రకటించింది.

అదివరకు ఏవో సంస్కరణల నుఅమలు జరుపుతానన్న గవర్నరు జనరలు ఇప్పుడు సంస్కరణలకు బదులు పైశాచికచర్యలను అమలుజరుపుతున్నా డన్నారు. ఫార్మోసా ప్రముఖులను చిత్రవధలు చేయడంకూడా సాగుతున్నదన్నారు. అదీని రాజధాని ఒక స్మశానంలాగుందన్నారు.

అమెరికావిధాన నిర్ణయంలో ఇండియా స్థానం

ట్రూమన్ ప్రకటనపై వ్యాఖ్యలు

వాషింగ్టన్, మార్చి 13

అమెరికా విధాన నిర్ణయంలో ఇండియాకు చాల ప్రాధాన్యత ఇస్తున్నారని ట్రూమన్ అనుచర వర్గాలు తెలుపుతున్నారు. సోవియటు పలుకుబడి, కమ్యూనిష్టు ఉద్యమమూ విస్తరించకుండా ఉండడానికి గ్రీసు, టర్కీల్లో జోక్యం కలిగించుకోవా లన్నప్పుడుకూడా ఇండియా వీరి దృష్టిలో ఉన్నదట. గ్రీసు, టర్కీలు ప్రాథమిక లక్ష్యాలనీ, ఇండియా, ఇతర దేశాలు ప్రధాన లక్ష్యాలనీ విషయజ్ఞులు ట్రూమన్ ఉపన్యాసాన్ని వ్యాఖ్యానించారు.

సోవియటు రష్యా తన పలుకుబడిని దక్షిణదిక్కుగా విస్తరించుకో జూస్తూందనీ, ఇరాన్, అరేబియన్ సముద్ర తీరాలపై స్థావర మేర్పరుచుకో జూస్తూందనీ ట్రూమన్, అతని సలహాదార్లూ ఊహిస్తున్నారు. ఈ రంగానికి గ్రీసు టర్కీలు సింహద్వారాలయినప్పటికీ, చివరకు ఇండియాను, చుట్టుప్రక్కల దేశాలను కూడా కాపాడవలసిన బాధ్యతను గురించి ఆలోచించవలసి వస్తుందని వీరిప్పుడే అనుకుంటున్నారట.

ఇండియాలోని తాత్కాలిక జాతీయ ప్రభుత్వం కమ్యూనిష్టు పలుకుబడికి లోనవుతున్న దన్న వార్తలను వీరెవ్వరూ నమ్మడంలేదు. కాని, నడమటి ఆసియాపై సోవియటు పలుకుబడి సంపాదిస్తే, ఇండియాకూడా సోవియటు కిందికి పోతుందని వీరి ఊహ.

అందుచేత, గ్రీసు టర్కీలను గురించి ఇప్పుడు ప్రధానంగా మాట్లాడినప్పటికీ, సోవియటు 'బూచి' ని చూపి, ఇండియాను కూడా 'రెక్క' కిందికి తీసుకోవడమే అమెరికా ప్రభుత్వపు ప్రధాన ఆశయమని విషయజ్ఞుల వ్యాఖ్యానం.

అమెరికా పత్రికల వ్యాఖ్యలు

కొన్ని దేశాలపై ఇతరులు కమ్యూనిస్టు ప్రభుత్వాలను రుద్దుతున్నారనీ, ఇరుగు పొరుగు దేశాల్లోకి తమ పలుకుబడిని అక్రమముగా చొరబెడుతున్నారనీ ట్రూమన్ చేసిన ఆరోపణలు రష్యాను ఉద్దేశించి చేయబడినవని అనిఅందరికీస్పష్టమయింది. మైనారిటీలనియంతృత్వం అన్నమాటలు తూర్పు యూరపులో కమ్యూనిస్టు పార్టీల నాయకత్వంక్రింద ఏర్పడిన ప్రజా ప్రభుత్వాలపై వేసిన నిందగా అందరూ గుర్తించారు.

సోవియటుతో యుద్ధం ప్రవృత్తి

ట్రూమన్ ఉపన్యాసానికి అమెరికా పత్రికలిచ్చిన శీర్షికలు యుద్ధకాలాల్ని గుర్తుకు తెచ్చాయి. "రష్యా రాజ్య విస్తరణపై ట్రూమన్ యుద్ధం" అని 'చికాగో ట్రిబ్యూన్' పత్రిక: "కమ్యూనిస్టు వ్యాప్తిని అరికట్టడానికి అమెరికాతోకలిసి యుద్ధంచేయమని ట్రూమన్ పిలుపు" అని 'వాషింగ్టన్ పోస్టు': "కమ్యూనిస్టుల దారిమంచి ప్రపంచాన్ని కాపాడాలని ట్రూమన్ సందేశం" అని 'న్యూయార్కు టైమ్సు.'

ముందుముందు సోవియటుతో యుద్ధం ప్రారంభం కావచ్చునని అమెరికా శాసన సభ్యులు బాహాటంగా చర్చలుజరుపుతున్నారు.

అమెరికాఅధికారుల హడావిడి

ట్రూమన్ వివరించిన నూతన విధానం యొక్క ప్రాముఖ్యతను, దాని పరిణామం అమెరికా కాంగ్రెసూ, ప్రజలూ పూర్తిగా గుర్తించే అవకాశం కలిగించడం కోసం దానిపై విదేశాంగ వ్యవహార ఉపసంఘచర్చ బహిరంగంగా జరుగుతుందని వాండెన్బర్గ్ ప్రకటించాడు. మూడవయుద్ధపిపాసి అయిన వాండెన్బర్గ్ ఆ సంఘానికి అధ్యక్షుడు. ఈ సందర్భంలో ట్రూమన్‌ను అన్నివిధాల బలపరచాలంటూ ఈ రిపబ్లిక్ పార్టీనాయకుడు ఒక ప్రకటన చేశాడు.

అమెరికా విదేశాంగశాఖ నాయకులూ, మిలిటరీ, నౌకాశాఖనాయకులూ, పైడిపపంచ నాయకులూ కలిసి చిన్న రహస్యసంభాషణలు జరిపారు.

కామన్సులో చర్చిస్తారు

లండన్, మార్చి 13

ట్రూమన్ ఉపన్యాసంపై కామన్సులో చర్చ జరుపవలసిందని ఈవేళ లేబరుసభ్యులు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. చర్చిలు, ఈడెన్‌కూడా ఇదే కోరారు.

రేపే దీనిని గురించి చర్చించాలని ఒక సభ్యుడు కోరాడు. రేపు సాధ్యంకాదనీ, మరొకరోజును నిర్ణయించడంగురించి ప్రభుత్వము ఆలోచిస్తుందనీ ప్రభుత్వం తరపున గ్రీన్‌వుడ్ జవాబుచెప్పాడు.

ఫాసిస్టుగ్రీసుకు బ్రిటన్ ఇచ్చిన అప్పును తీర్చనక్కరలేదట

ఆహార సప్లయిలకంటూ బ్రిటిష్ మిలిటరీ అధికారులద్వారా గ్రీకు ఫాసిస్టు ప్రభుత్వానికి బ్రిటన్ అయిదుకోట్ల పౌన్ల అప్పఇచ్చింది. ఈ అప్పును తీర్చుకోవలసిన అవసరం లేదంటూ బ్రిటిష్ ప్రభుత్వం తవరాయబారి ద్వారా గ్రీకు ప్రభుత్వానికి తెలియజేసింది.

బెంగాల్ అసెంబ్లీలో కాంగ్రెస్‌సభ్యుల వాకౌట్

కలకత్తా, మార్చి 12

భారతరక్షణచట్టం అమలు కాగానే చేయబడ్డ 10 ఆర్డినెన్సులకు కాలవ్యవధి మార్చి 18 తో ముగుస్తుంది. వాటికి ప్రాణంపోయడానికై తెచ్చిన బిల్లును మద్రాసు ప్రజారక్షణబిల్లుమాదిరిగానే త్వరలో గవర్నరు సంతకం పొందవలసి వుండడంవల్ల రాత్రి సమావేశాలు జరిపి త్వరత్వరగా చర్చ ముగించాలని రాత్రి సమావేశాలు ఏర్పాటు చేయబడినాయి.

వెంటనే అదిన్యాయవిరుద్ధం అనికాంగ్రెస్ శాసనసభ్యులందరూ వాకౌట్‌చేశారు. వెళ్ళిపోయేముందు లలితచంద్రదాస్ ఈవిధంగా ఉపన్యసించారు.

"నిరంకుశ ఆర్డినెన్సులు పదింటిని చట్టాలుగా మార్చడానికే ఈబిల్లు ఉద్దేశించారు. ఈ ఆర్డినెన్సులు ప్రజల పౌరహక్కుల్ని అపహరించాయి. దుర్భర హింసాకాండ నడిపిస్తున్నాయి. ఈబిల్లును త్వరలో చట్టం చెయ్యాలనే ఆతురతతో ప్రతిపక్షాన్నికూడా సంప్రదించకుండా న్యాయవిరుద్ధంగా రాత్రి సమావేశాలు నిర్ణయించారు."

అస్సాములో లీగువారి అరెస్టులు

తేజీపూర్, మార్చి 12

అస్సాంరాష్ట్రం లీగు అధ్యక్షుడు మౌలానా అబుల్ హమీద్‌ఖాన్ విచారణ మార్చి 20 తేదీ ప్రారంభమవుతుంది. ఆయనతోపాటు 12 మందిని అరెస్టుచేశారు. ప్రజలు అరెస్టయినవారిని తీసుకుపోకుండా పోలీసులను చుట్టుముట్టారు. కాని ఎలాగో పోలీసులు వెళ్ళగలిగారు.

శాంతి ఏర్పడింది అనుకోవడంసాహసం

బ్రిటిష్ యుద్ధమంత్రి ప్రకటన

లండన్, మార్చి 13

బ్రిటిష్ సేనల కింద ఖర్చులనుగురించి కామన్సు సభలో ఈవేళ చర్చ జరిగింది. ఈ ఖర్చులను వివరిస్తూ యుద్ధశాఖమంత్రి జాన్ బెల్లింగర్ ఇలా అన్నాడు:

"ఏలాంటి అవసరాలకయినా తగినట్లు సేనలను సిద్ధంగా ఉంచడానికి ప్రభుత్వం నిశ్చయించుకుంది.

"శాంతి ఏర్పడింది అని ఈనాడు అనుకోవడం చాల సాహసం. సేనలను తగ్గించుకోవచ్చునవిధం ఇంకా సాహసం.

"శాంతి ఒడంబడికలు అమలు జరుగుతాయనే గ్యారంటీ ఏమీలేదు."

హంగరీ పట్ల అమెరికావైఖరిమార్పు

వాషింగ్టన్, మార్చి 13

హంగరీ ప్రభుత్వంలో తమకనుకూలమైన 'భూస్వాములపార్టీ' నాయకత్వం వహించడం చూచి అమెరికా ప్రభుత్వం కావలసినంత ఆర్థిక సహాయాన్ని వాగ్దానంచేసింది. దీనికి సంబంధించి ఎన్నోప్లానులు కూడా తయారు చేసిందట: గత మాసంలో 1½ కోట్ల డాలర్ల సహాయాన్ని తెలుపుతూ, "ఇకముందు ఇంకా ఎక్కువ సహాయం చేయగలపరిస్థితులేర్పడుతాయని ఆశిస్తున్నాము" అని అమెరికా ప్రభుత్వం తెలిపింది.

కాని, ఈనాడు 'భూస్వాములపార్టీ' ప్రముఖులు హంగరీలో దేశద్రోహకర కుట్రదారులుగా బయటపడ్డారు. ఆ పార్టీనాయకత్వాన్ని తొలగించవలసిందని బ్రహ్మాండమైన ఆందోళన బయలుదేరింది.

దీనినిచూచి, ఆర్థిక సహాయాన్ని గురించి మొదటచేసిన వాగ్దానాలను చెల్లిస్తామో లేదో చెప్పలేము అని అమెరికా వారంటున్నారు.



Edited, Printed & Published by Katragadda Rajagopala rao at the Prajasakti Press, Moghalrajapuram, Bezwada.

END OF ISSUE